BHARATH SAMACHAR DIGITAL

4, డిసెంబర్ 2025, గురువారం భారత్ సమాచార్

హాలహర్వి పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ



భారత్ సమాచార్, నంద్యాల జిల్లా: ఆలూరు పరిధిలోని హాలహర్వి మండల పోలీస్ స్టేషన్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి, వార్షిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లో నమోదైన, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు, డ్రంకెన్ డ్రైవ్ కేసులపై కఠినంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ప్రాపర్టీ కేసులను వేగంగా చేధించి రికవరీలు చేయాలని, విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని ఆదేశించారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరామయ్య, సీఐ రవి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar